# సూర్య

16వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 05, డిసెంబర్ 2023 పేజీలు - 8


## స్ఫటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహెూమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి 8 గంటల 15 నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 31,98,254.



## నల్లగొండలో ఘోర ప్రమాదం....

### బస్సులో ఒక వ్యక్తి సజీవ దహనం

నల్లగొండ జిల్లా బ్యూరో

నల్లగొండ జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుండి చీరాలకు బయలుదేరిన శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సులో మర్రిగూడ దగ్గర షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సులోని ఏసీ డెమో నుండి మంటలు రావడం గమనించిన డ్రైవర్ బస్సును పక్కకు ఆపి వెంటనే ప్రయాణీకులను కిందకు దింపేశారు. అయితే, నిద్ర మత్తులో ఉన్న ఓ వ్యక్తి బస్సు దిగకపోవడంతో బస్సులోనే సజీవ దహనం అయ్యారు. మరి కొందరు గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 38 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. షార్ట్ సర్క్యూట్ కారణంగా బస్సు మంటల్లో పూర్తిగా దగ్ధం అయ్యింది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గంజి యుగంధర్‌కి ఆసియా అంతర్జాతీయ అవార్డు ప్రధానం

8లో

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ హవా....







### 11 స్థానాల్లో ఘన విజయం

### నకిరేకల్ అభ్యర్థి వీరేశంకు 68,839 అత్యధిక మెజార్టీ

### ఒక్క స్థానానికి పరిమితమైన బిఆర్ఎస్

### జగదీశ్ రెడ్డికి 4,606 ఓట్లతో గెలుపు

ఉమ్మడి జిల్లా బ్యూరో

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సాధారణ ఎన్నికల ఫలితాల్లో సత్తా చాటింది. ఉమ్మడి జిల్లాలోని 12అసెంబ్లీ స్థానాలకు గాను కాంగ్రెస్ అభ్యర్థులు 11 స్థానాల్లో ఘన విజయం సాధించగా, బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి 4,606 ఓట్లతో గెలుపొందారు. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కంచుకోటగా గత వైభవాన్ని చాటుకుంది. తొలిసారిగా నల్లగొండ జిల్లా నుండి అసెంబ్లీకి 5 గురు అభ్యర్థులు కాంగ్రెస్ నుండి గెలుపొందారు.మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ టిక్కెట్‌ను చివరి నిమిషంలో దక్కించుకున్న బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)బిఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్ రావుపై 47,283 ఓట్ల భారీ మెజార్టీ సాధించారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు జైవీర్ రెడ్డి, నాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ టిక్కెట్ దక్కించుకొని భారీ మెజార్టీతో నోముల భగత్ పై 55,849 ఓట్లతో విజయం సాధించారు. అదే విధంగా తుంగతుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగి బరితో నిలిచిన మందుల సామేల్ బిఆర్ఎస్ అభ్యర్థి గాదర్ కిషోర్ కుమార్ పై 51,094 మెజార్టీతో విజయం సాధించారు. భువనగిరి నియోజకవర్గం నుండి కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నుండి టిక్కెట్ రాదని ఉద్దేశంతో బిఆర్ఎస్‌లోకి వెళ్లి అందులో నుండి తిరిగి మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ లోకి వచ్చి చివరి నిమిషంలో కాంగ్రెస్ బీఫామ్ పొంది భారీ మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి పై 26,201 మెజార్టీతో విజయం సాధించారు. ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య తొలి సారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి బిఆర్ఎస్ ఎమ్మెల్యే గొంగిడి సునితపై 48,900 మెజార్టీతో విజయం సాధించారు. వీరంతా ప్రస్తుత ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలుపొంది తొలి సారి అసెంబ్లీలో అడుగు పెట్ట నున్నారు. అదే విధంగా మాజీ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమట్ రెడ్డి వెంకట్ రెడ్డిలు కూడా భారీ మోజార్టీతో గెలిచి ముఖ్యమంత్రి రేసులో ఉన్నట్లు సమాచారం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 స్థానాలకు గాను 11 స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించి నల్లగొండ జిల్లాకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చారు.

## ఘనంగా 18 మెట్ల మహా పడిపూజ

### - బీరెల్లి మహేందర్ ఇంట్లో స్వామి పూజా కార్యక్రమాలు

### - ఎట్టయ్య గురుస్వామికి రెండు నిమిషాలు మౌనం







చింతపల్లి, మేజర్ న్యూస్ : చింతపల్లి మండలం గోడకండ్ల గ్రామానికి చెందిన బీరెల్లి. మహేందర్ గురు స్వామి 18 మెట్టు మహా పడిపూజ చందర్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయము హెూమము, గణపతికి, సుబ్రమణ్య స్వామికి పూజలు అయ్యప్పకు పంచామృతాలతో అభిషేకం తదితర పూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్పకు అభిషేకం అనంతరం 18 మెట్లకు పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. మహాపడి అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయ్యప్ప గురుస్వాములను గురుస్వామి బీరెల్లి. మహేందర్ ఘనంగా సన్మానించారు ఈ పూజా కార్యక్రమంలో గురుస్వాములు జగదీశ్వరా చారి,మట్ట. యాదయ్య స్వామి, పురోహితులు ప్రవీణ్ శర్మ స్వామి, బిజెపి రాష్ట్ర నాయకులు, గురుస్వామి భాషా స్వామి, నారాయణరెడ్డి, పోల అశోక్, టి టిడిపి సీనియర్ నాయకులు దోటి సంతోష్ స్వామి, వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు తదితరులు ఉన్నారు. సుమారు 500 మంది స్వాములు పాల్గొన్నట్టు గురుస్వామి బి.మహేందర్ స్వామి తెలిపారు.

## దివ్య విమాన గోపురానికి కాపర్ మౌల్డింగ్ వర్క్ పూర్తి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం శ్రీ స్వామివారి దివ్య విమాన గోపురమునకు భక్తుల ద్వారా వచ్చిన విరాళం ద్వారా బంగారు తాపడానికి గాను ప్రస్తుతం కాపర్ మౌల్డింగ్ వర్క్ పూర్తి కాబడినది. ఇట్టి పనులకు గాను10,680 కేజీల టీవీకాపర్ వినియోగించబడినది. కాపర్ పనులకు 5.40 కోట్లు రుపాయలు వ్యయము అయినది. కావున ఇట్టి విషయం సమాచార నిమిత్తం తెలియజేయడమైనది.

# నడిగూడేం మండల వ్యాప్తంగా వీచిన హస్తం గాలి

## మండలంలో 4017 మెజార్టీ

## కాంగ్రెస్ అభ్యర్థికి 11796 ఓట్లు

నడిగూడేం, మేజర్‌న్యూస్ : నడిగూడేం మండల వ్యాప్తంగా హస్తం గాలి వీచింది. మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతికి 11796 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 4017 మెజార్టీ వచ్చింది. దీనితో నాయకులు కార్యకర్త ల్లో ఉత్సహం పెరిగింది.అన్ని గ్రామాల్లొ కాంగ్రెస్ పార్టీ మెజార్టీ లో ఉంది.బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్య యాదవ్ సొంత గ్రామం లో కూడా కాంగ్రెస్ కే మెజార్టీ వచ్చింది.దిణితో నాయకులు కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు.

# మల్లన్న కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు

## బీఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్

మునగాల, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలకు మండల బీఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, మునగాల పిఏసిఎస్ ఛైర్మన్ కందిబండ సత్యనారాయణలు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం మునగాలలొ విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల్లొ గెలుపు ఓటములు సహజమని కార్యకర్తలు అధైర్య పడవద్దని, ప్రజా సమస్యల పై పోరాడాలన్నారు.కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ సంధర్బంగా నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మేల్యే పద్మావతి ఉత్తమ్ కు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో తడ్వాయి పిఏసిఎస్ ఛైర్మన్ తొగరు సీతారాములు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వీరంరెడ్డి లింగారెడ్డి, కొంపెల్లి వీరబాబు, ఏనుగుల నాగేశ్వరావు, షేక్ సైదా, నవీన్ రెడ్డి, గవిని శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు.

# కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి గెలుపు కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి

మునగాల,మేజర్‌న్యూస్:కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి గెలుపు కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.గత నెల రోజులుగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేసారని అందుకె రికార్డు స్థాయి మెజార్టీ చేతికి వచ్చిందన్నారు.కార్యకర్తలు ఐక్యంగా ఉండి అభివృద్ది చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమం లో సీనియర్ నాయకులు నల్లాపాటి శ్రీనివాసరావు,బుచ్చిపాపయ్య, కోటేశ్వరావు,బుచ్చిపాపయ్య,కాసర్ల కోటేశ్వరావు, కాసర్ల శ్రీనివాస్, వెంకట్,ఈదా రావు,రషీద్,యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృాఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడీస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృాఎష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో

భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృాఎష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ. 11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృషి మొత్తం ప్రకృతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్దాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ పుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్రి ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ : ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

సూర్య



### కెసీఆర్ ప్రభుత్వం పోయిందని

# గుండు కొట్టించుకున్న ఆర్‌టిసి డ్రైవర్ కుంబం శ్రీనివాసులు



డిండి, మేజర్‌న్యూస్ ; మండల పరదిలోని కందుకూర్ గ్రామానికి చేందిన కుంబం శ్రీనివాసులు తండ్రి రాములు, హైద్రాబాద్‌లోని ముషిరామ్‌బాద్ ఆర్‌టిసి డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కెసిఆర్ ప్రభుత్వం ఓడిపోతే తాను గుండు గీయించుకుంటానని తన తోటి ఆర్‌టిసి సిబ్బందితో ఎన్నికలకు ముందు బెట్ కట్యాడని అందువల్లా కెసీఆర్ ప్రభుత్వం ఓడిపోవడంతో తాను కట్టిన శరతకు కట్టుబడి సోమవారం గుండు గీంచుకున్నాడు. ఈ సందర్భంగా శ్రీను విలేకర్లతో మాట్లాడుతు తమ కొర్కేలు తీర్చాలని ఆర్‌టిసి కార్మికులుగా 55 రోజులు సమ్మె చేస్తు దాదాపుగా 35 మంది ఆత్మ హత్యలు చేసుకున్నా కేసీఆర్, ఆయన ప్రభుత్వం కనికరించలేదని, అలాగే నేటికి ఆర్‌టిసికి ఓ దారి చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నిరసనతో కెసీఆర్ ప్రభుత్వం పోవాలని కోరుకున్నామని అలా జర్గడం వల్ల గుండు గీయించుకున్నా ఆనందగానే వుందని అన్నాడు. ఇప్పటికైనా మా బ్రతుకులు బాగుపడుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎంతో కాలంగా బిఆర్‌యస్ పార్టికి అనుకూలంగా వుండే వాడినని అయినా ఇలా చేయక తప్పలేదని అన్నారు. కొంత కాలంగా ఆర్‌టిసి కార్మికులుగా ఆవేదన పడుతున్నామని వ్యతిరేక ఓటుంగ్‌లో మేము మా కుటుంబాలు పాల్గోన్నామని ఆవేదనతో చేప్పారు.

# రేవంత్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన వెంకటేశ్వర్ రావు





డిండి, మేజర్‌న్యూస్ : డిండి మండల నాయకులు, దేవరకొండ నియోజక వర్గ బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు డి.వెంకటేశ్వర్ రావు సోమవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ అధ్యక్షులు, కాబోయె ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కల్సుకున్నారు. అంతకు ముందు ఉదయం డిండి మండల కేంద్రంలోని కట్ట మైసమ్మ వద్ద బాలునాయక్ గెలుపు పట్లా హర్షం వ్యక్తం చేస్తు పార్టి కార్యకర్తలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా విలేకర్లతో మాట్లాడుతు కాంగ్రేస్ పార్టికి, బాలునాయక్ ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. అందరికి అందుబాటులో వుంటు సేవ చేసుకుంటామని అన్నారు. బాలునాయక్ కు రాష్ట్రంలో మంత్రి పదవి రావాలని ప్ర్యేక పూజలు నిర్వహించామని , వస్తే అమ్మవారికి ప్రత్యేక పూజలు బాలునాయక్‌తో చేయిస్తామని, మొక్కామని తెలిపారు. రావాలని అందరు కోరుకోవాలని అనుకుందామ్. ఈ కార్యక్రమంలో మూడావత్ బీముడు, పోలం లక్ష్మణ్, సిపిఐ బోల్లే శైలేష్, గడ్డమీది సాయి, కుష్ణ, గ్రామ ఉపసర్పంచ్ వెంకటేశ్, తదితరులున్నారు.

# కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

నకిరేకల్, మేజర్‌న్యూస్ ః నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టి అభ్యర్ధి వేముల వీరేశం భారీ మెజార్టీతో విజయం సాదించడంతో చందుపట్ల గ్రామంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు రంగారెడ్డి మాట్లాడుతూ వీరేశం గెలుపు కోరకు కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. కాంగ్రేస్ పాలనలో ప్రజలందరికి సంక్షేమ పధకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కోప్పు సత్తయ్య, నర్సింగ్ వెంకటేశం, బెజవాడ లక్ష్మినారాయణ, వెంకటాచారి, సైదులు, సందీస్, సంతోష్, నాగరాజు, రామకృష్ణ, రాజు, కృష్ణ, రమేష్, యాదగిరి, యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి మండల ప్రజలకు ధన్యవాదములు

### టిపిసిసి సభ్యులు పిఏసిఎస్ చైర్మెన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ గెలుపుకు సహకరించిన దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు, కొండమల్లేపల్లి మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతున్నట్లు టిపిసిసి సభ్యులు, పిఏసిఎస్ చేర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండలం పరిధిలో కాంగ్రెస్ పార్టీకి మూడు వేలకు పైచిలుకు మెజారిటీ ఇచ్చారని అన్నారు. దేవరకొండలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్‌కు 30 వేల మెజారిటీతో గెలవడం సంతోషకరమన్నారు. మునుముందు మరెన్నో గెలుపులకు కార్యకర్తలు ముందుండాలని కోరినారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బాలునాయక్ సహకారంతో ప్రతి కార్యకర్తకు మంచి భవిష్యతు ఉంటుంది అని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# శివాలయాలలో కార్తీకమాస పూజలు




చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా అన్ని దేవాలయాలలో కార్తీకమాసం సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులు, పూజారి పాండియన్ తదితరులు ఉన్నారు వచ్చిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో పురుగుల బియ్యంతో మధ్యాహ్న భోజనం

గుండాల, మేజర్‌న్యూస్ ః మన తెలంగాణ గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత నెల రోజులుగా ముక్కిపోపయి తెల్ల పురుగులు పట్టిన బియ్యంతోటే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నట్టు విద్యార్థులు వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్ధుల సంక్షేమం కోరి మధ్యాహ్నం భోజనం సన్న బియ్యంతో అన్న పెట్టాలని నిర్ణయం తీసుకున్న కిందిస్థాయి సిబ్బంది సహకరించకపోవడంతో పాఠశాలలో పురుగులతో ఉన్న బియ్యంతో విద్యార్ధులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తూ విద్యార్థుల ఆరోగ్యం క్షీణించే విధంగా సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారని మండల స్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో గతంలో ఆదర్శ పాఠశాలలో ఇదే విధంగా మధ్యాహ్నం భోజనం వడ్డిస్తూ విద్యార్థులను ఇబ్బంది చేశారని వెంటనే జిల్లా స్థాయి అధికారులు ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు బియ్యాన్ని మార్చి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించారు. మధ్యాహ్నం భోజన పథకాన్ని మండల జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఎవరికి ఫిర్యాదు చేసిన స్పందించకపోవడంతో విద్యార్థులు మధ్యాహ భోజనం తినకుండానే అన్న పారవేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి గుండాల ప్రభుత్వ పాఠశాలలో నిల్వ ఉన్న బియ్యాన్ని మార్చి నాణ్యత గల బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

# రాజగోపాల్ రెడ్డి విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### సుర్కంటి బాలకృష్ణారెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాణ్యతలేని పనులు చేసి మునుగోడు ను అభివృద్ధి చేశానన్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మునుగోడు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుర్కంటి బాలకృష్ణారెడ్డి అన్నారు. నిత్యం మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామాతోనే మునుగోడు అభివృద్ధి చెందిందని ప్రజలు విశ్వసించారు కనుకే మరలా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మునుగోడు ప్రజలు పట్టం కట్టారన్నారు. మునుగోడు లో ఎంతోమంది ప్రజలకు సహాయం చేస్తూ సహాయపడుతూ మునుగోడు ప్రజలే తన బలం బలగమని నమ్మే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఘన విజయాన్ని అందించిన ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ నీతివంతమైన పాలన అందిస్తుందనే ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను నిలబెట్టుకుంటుందని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణలో నూతన శకం ఆరంభం కానుంది

### విజయోత్సవ ర్యాలీలో కాంగ్రెస్ సిపిఐ నేతల వ్యాఖ్య....

నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః నేటి నుంచి తెలంగాణలో నూతన శకం ఆరంభం కానుందని కాంగ్రెస్ పార్టీ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి... పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి సిపిఐ జిల్లా సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయడు అన్నారు. రాష్ట్రంలోనూ జిల్లాలోనూ ముఖ్యంగా హుజూర్‌నగర్‌లో నూ కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేరేడుచర్ల మండల కేంద్రంలో జరిగిన విజయోత్సవ ర్యాలీని ఉద్దేశించి వారు ప్రసంగిస్తూ... ఎన్నో త్యాగాలు చేసి సాధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలు... కన్నీళ్ల పాలయ్యాయని. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వ నిరికరించడం వల్లనే... నిరుద్యోగ యువత పిడికిళ్ళు బిగించి ఈ రాష్ట్రం నుంచి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమి కొట్టారని, కనీసం ఉద్యోగస్తులకు 15వ తేదీ వచ్చే వరకు జీతాలు ఇవ్వలేక ఉద్యోగులను నానా యాతనలు పెట్టారని, పది సంత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేశాడని నిరుద్యోగుల, ఉద్యోగుల, రైతుల, వ్యవసాయ, కార్మికుల, మహిళల శాపనార్ధాలతో ఈ తెలంగాణ రాష్ట్రానికి పట్టిన పీడ విరగడైందని దళిత బంధు పేరుతో, బీసీ బంధు పేరుతో ,మైనార్టీ బంధు పేరుతో, గిరిజన బంధు పేరుతో ప్రతి ఎన్నికల్లో అబద్ధాలతో తప్పుడు వాగ్దానాలతో గత రెండు ఎన్నికల్లో లబ్ది పొందారని... కెసిఆర్ నీచమైన నైజాన్ని అర్థం చేసుకున్న తెలంగాణ ప్రజలు చైతన్యవంతమై...సిపిఐ టిడిపి సహాయ సహకారాలతో బిఆర్ఎస్ అదికార మదాన్ని అణిచివేయగలిగామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చలకూరి ప్రకాశం, రణపంగు నాగయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అమరారపు పున్నయ్య, సిపిఐ నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు, శ్రీను, ఆకారపు వెంకటేశ్వర్లు, తాళ్ల సురేష్ రెడ్డి, పాల్వాయి కృష్ణమూర్తి, పాండు నాయక్, మచ్చ శీను, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. లక్ష్మి, సిపిఐ సీనియర్ నాయకులు భిక్షం పాల్గొన్నారు.

# ఎవ్వరు అధైర్య పడోద్దు అండగా ఉంటా

## చాడ కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ గెలుపు కోసం నిరంతరం కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని చాడ కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా ఎప్పటి లాగానే నమ్ముకున్న కార్యకర్తలకు అందుబాటులో ఉంటానన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం గెలిచిన నాడు గర్వం లేదు ఓటమితో కృంగిపోయేది లేదని ఆయన అన్నారు. ఈ ఓటమి ఓ అభ్యాసంగా తీసుకొని రెట్టింపుతో పని చేద్దాం కేసిఆర్ నాయకత్వంలో కలిసి ముందుకు సాగుదామన్నారు.

# కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టిన ప్రజలు

## మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికే ప్రజలు స్వాగతం పలికి పట్టం కట్టారని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజును సూర్య దినపత్రిక పలకరించగా వారు మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏ ఆశయం కోసం అయితే కేసీఆర్ పై కొట్లాడాడో నేడు ఆ లక్ష్యం నెరవేరిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు విముక్తి పొందారని తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని తెలంగాణ ప్రజలు తీర్చుకున్నారని అన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏ లక్ష్యం కోసమైతే పార్టీ మారాడో అప్పుడు మునుగోడు బై ఎలక్షన్‌లో మునుగోడు ప్రజలు ఆయన నిర్ణయాన్ని తిరస్కరించినా, నేడు అతను తీసుకున్న నిర్ణయాన్ని మునుగోడు ప్రజలు సమర్థించారన్నారు. నీతివంతమైన పాలనకు తెలంగాణ ప్రజలు పట్టం కట్టారని అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించిన మునుగోడు ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుంది

## - మార్గం నరసింహ యాదవ్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కంచుకోటగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించిందని యాదవ సంఘం నాయకులు మార్గం నరసింహ అన్నారు. నల్లగొండ, మునుగోడులో కోమటిరెడ్డి బ్రదర్స్ ఘన విజయం సాధించడంతో వారి చిత్రపటాలకు యాదవ సంఘం నాయకులు మార్గం నరసింహ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 స్థానాలను కైవసం చేసుకుని పూర్వ వైభోవాన్ని కాంగ్రెస్ చాటుకుందని కొనియాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన 11 మంది బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ఖంగు తిఖనిపించిందని. ఈ ఎన్నికల్లో 11 స్థానాలను గెలుచుకుని మరోసారి ఉమ్మడి జిల్లాపై కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుందన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పాలాభిషేకం కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ ఉపసర్పంచ్ పాక పద్మ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోర్పునూరి రవి గౌడ్, జాల శ్రీకాంత్, హేమంత్, భాస్కర్, యాదయ్య, వసంత, కవిత, అలివేలు, తులసి, యశోద, మంజుల, ఈశ్వరమ్మ, పద్మ పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట కేకేసి ఆటో యూనియన్ ర్యాలీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి జిల్లా యాదగిరిగుట్టలోని వైకుంఠ ద్వారం నుండి ఆలేరు ఎమ్మెల్యేగా గెలిచిన బీర్ల ఐలయ్య ఇంటి వరకు కేకేసి ఆటో యూనియన్ యాదగిరిగుట్ట వీరు ర్యాలీ నిర్వహించారు. పలువురు ఆటో కార్మికులు బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో హర్షం వ్యక్తం చేశారు. యాదాద్రి కొండపైకి ఆటోలు అనుమతిస్తామని తెలిపిన బీర్ల ఐలయ్యకు తాము మద్దతుగా నిలిచి ఓట్లు వేసి గెలిపించమన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది దేవేందర్, గుండు నరసింహ, మొగులయ్య, ఎండి మన్సూర్ పాషా, ఆవుల సత్తయ్య, బంగారి, బాలరాజు, వర్మ మల్లేష్, బొమ్మ కృష్ణ, ఎర్ర సాయి, కే.సత్యం పాల్గొన్నారు.

# శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో గురు స్వామి గుండు శ్రీరాములు ఆధ్వర్యంలో 7 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడిలు కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా గణపతి హెూమం స్వామి వారికి సర్వాభిషేక కార్యక్రమాలను నిర్వహించి భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించి శబరి యాత్ర బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్, పాలది యాదగిరి, గుండు ఉప్పలయ్య, మంగళపల్లి రమేష్, సుంకి భాస్కర్, పాలాది సాయికుమార్, సూరపల్లి భూషణ్, గంజిరాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పని దర్శించుకున్న కురుమేడు కాంగ్రెస్ కార్యకర్తలు

## బాలునాయక్ గెలిచిన సందర్భంగా ప్రత్యేక పూజలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా నేనావత్ బాలునాయక్ గెలిచిన సందర్భంగా కేరళలోని శబరిమల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు, మొక్కులు తీర్చుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిక్కొండ సాయిరాం తెలిపారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉప్పు శేఖర్, బ్రె. వెంకటయ్య, చేపూరి వెంకటేష్, గౌని రమేష్, నరసింహ, డి.నరేష్, ఎస్.భాస్కర్, రమేష్, రాజేష్, బిక్షమయ్య తదితరులు ఉన్నారు.



# ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహాజం

## దేవరకొండ నియోజకవర్గ ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

## - కంకణాల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా స్వామ్యంలో గెలుపు ఓటములు సహాజం దేవరకొండ నియోజకవర్గ ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడ్డ పార్టీ చింతపల్లి మండల నాయకులకు, కార్యకర్తలకు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాజకీయాలలో గెలుపు, ఓటములు సహజం ఎవరు కూడా అధైర్య పడవద్దని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బాలునాయక్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

# చింతపల్లి మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన నాగభూషణం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలునాయక్‌కి చింతపల్లి మండలంలో అత్యధికంగా 5000 పై చిలుకు ఓట్ల మెజార్టీ ఇచ్చిన చింతపల్లి మండల ప్రజలందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు చింతపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం తెలిపారు. చింతపల్లి మండలంలోని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక గ్రామ పంచాయతీ ఎలక్షన్ లాగా కష్టపడి ప్రతి ఇల్లు తిరిగి ఓటర్కు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ స్కీమ్లను కూడా పరిచయం చేసి, ప్రతి గ్రామంలో భారీ మెజార్టీ ఇచ్చి దేవరకొండలోనే చింతపల్లి మండలంలో అత్యధిక మెజార్టీ ఇచ్చినందుకు మండల స్థాయి జిల్లా స్థాయి గ్రామస్థాయి నాయకులు అందరికి కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు అని అధ్యక్షుడు ఏ.నాగభూషణం తెలిపారు.

# మొక్కు చెల్లించుకున్న 34వ వార్డు నాయకుడు



కోదాడ, మేజర్ న్యూస్ : 34వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుడుముల శ్రీను తన మొక్కు చెల్లించుకున్నట్లు వివరించాడు. ఉత్తమ్, పద్మావతి దంపతులు విజయం సాధిస్తే అర్వపల్లి దేవాలయానికి మైక్ బహూకరిస్తానని మొక్కుకున్నట్లు వివరించాడు. మొక్కుకున్న ప్రకారం వార్డులో జోలెపట్టి చందాలు సేకరించాడు. వచ్చిన డబ్బులతో మొక్కు చెల్లించిన్నట్లు పేర్కొన్నాడు. కౌన్సిలర్ గందం యాదగిరి, కుడుముల ముత్తయ్య, వెంకటేశ్వర్లు, గోపి పాల్గొన్నారు.



# నిప్పుల కొలిమి

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. నీళ్లు లేక జనం గొంతెండుతోంది. రోళ్లు పగులుతున్నాయి. భూపాలపల్లి జిల్లా చెల్పూరులో 50 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. ప్రజలు అతలాకుతలమవుతున్నారు. భద్రాద్రిలో భార్యభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఎండవేడిమిని తట్టుకోలేక సూర్యోద్రేకానికి భస్మీపటలమైంది. 1901 నుండి నేటి వరకు ఇంత ఘనం ఎండలు ఎప్పుడూ నమోదు కాలేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సూర్యుడి ఉగ్రతాపానికి ఉష్ణోగ్రతలు పైకి ఎగబాకుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించారు. అయినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. నల్లగొండ జిల్లాలో రైతు సమగ్ర సర్వేకు వెళ్లిన ఏఈఓ వడదెబ్బ తాకి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్త విధులు ముగించుకుని వస్తుండగా వడగాలి తగిలి జ్వరంతో మరణించింది. పొలంలో మంటలు ఆర్పేందుకు వెళ్ళిన ఇద్దరు రైతులు సజీవదహనమయ్యారు. తెలుగురాష్ట్రాలలో రోజుకు సగటున 20మందికి పైగా సూర్యతాపానికి బలవుతున్నారు. సాధారణం కన్నా 5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగితే వడగాలులుగా గుర్తిస్తారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే ప్రజలు వడదెబ్బకు గురవుతారు. ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 6384 మందికి వడదెబ్బ తగిలినట్టు ప్రకటించారు. 171 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదైనవి మాత్రమే. ఇంకా ప్రయివేటు ఆస్పత్రులలో లెక్కలు తీసుకుంటే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత నాలుగేండ్లలో వడదెబ్బకు దేశవ్యాపితంగా 4620 మంది చనిపోయారు. అందులో తెలుగు రాష్ట్రాల ప్రజలే 90శాతం పైగా ఉన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో 4246 మంది వడదెబ్బకు చనిపోవడం ఆందోళన కలిగించింది. ఇందులో ఎక్కువమంది ఉపాధి కూలీలూ గొర్రెల కాపరులూ కావడం విచారకరం. ప్రభుత్వం ఉపాధి కార్మికులకు నీడ, నీళ్ళు ప్రాథమిక వైద్య సౌకర్యాల ఏర్పాటులో విఫలమైంది. ఫలితంగా పేదల మరణాలకు కారణమైంది. ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా అందుకు భిన్నంగా ఏమీలేదు.

రోజూ వివిధ శాఖల పనితీరుపై తీరికలేకుండా సమీక్షలు జరుపుతున్న పాలకులు వడదెబ్బ మరణాలపై ఎందుకు సమీక్ష జరపడం లేదో ఆలోచించుకోవాలి. ఉపాధి పనులు జరుగుతున్న ప్రతిచోటా కూలీలు వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ ఆస్పత్రులలో వడదెబ్బకు గురైన వారికి ఇచ్చేందుకు కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో పెట్టలేదు. ప్రభుత్వం వడగాలుల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు చైతన్య కల్పించటం మరిచింది. మండే ఎండలకు ప్రాణనష్టమే కాదు ఆస్తినష్టం కూడా అధికంగానే జరుగుతున్నది. భూపాలపల్లిలో 20 గుడిసెలు, యాదగిరిగుట్టలో 75 గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. మంచిర్యాలలో షార్ట్ సర్క్యూట్‌తో వెయ్యి బస్తాల ధాన్యం కాలిపోయింది. ఆయా ప్రాంతాలలో అగ్నిమాపక కేంద్రాలు అందుబాటులో లేవు. కోట్లాది రూపాయలు అస్తినష్టం జరుగుతున్నది. ఇప్పటికీ అగ్ని ప్రమాదాలను అరికట్టడంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు.

హైదరాబాద్ సమీపంలో ఉన్న షాద్‌నగర్‌లో ఈవేసవిలో ఒక్కొక్క కుటుంబం మంచినీటి కోసం నెలకు రూ.2,500 ఖర్చు చేస్తున్నారు. తాగునీటి కొరత పల్లెలను పట్టిపీడిస్తున్నది. ప్రత్యామ్నాయం చూడాల్సిన పాలకులు చేతులెత్తేశారు. ఎప్పుడో వచ్చే మిషన్ భగీరథకు పాలకులు ఊదరగొట్టి జనానికి ఎండమావుల్లో నీళ్ళు తాగిస్తున్నారు. గత ఏడాది ప్రయివేటు బావులకు ఇవ్వాల్సిన కోట్లాది రూపాయలు చెల్లించలేదు. ఇప్పుడు బావుల యజమానులు లీజుకివ్వమంటే పాతబాకీ చెల్లించాలని అడుగుతున్నారు. ధనికరాష్ట్రం, బంగారు తెలంగాణ అని బడాయి మాటలు చెప్పే ఏలికలు పేదలకు నీళ్ళు కూడా అందించలేని దుస్థితిలో పడ్డారు.

గత ప్రభుత్వాలలో వడగాలులను ప్రకృతి విపత్తుల కమిటీ పరిధిలో చేర్చేందుకు కొంత చర్చ జరిగింది. కానీ ఫలితం లేదు. మోడీ సర్కారు కూడా ఆవైపు ఆలోచన చేయలేదు. వడగాలులను ప్రకృతి విపత్తుల జాబితాలో చేర్చడం వలన బాధితులకు సత్వరం లబ్ది చేకూరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మీద భారం తగ్గుతుంది. అందుకే వడగాలులను ప్రకృతి విపత్తుల జాబితాలో చేర్చాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రం మీద ఒత్తిడి చేయాలి. గతంలో వడదెబ్బ మృతులకు ఆపద్బంధు పథకం ద్వారా కొంత ఆర్థిక సహాయం అందించేవారు. మృతుల వివరాలు సేకరించేందుకు ముగ్గురు అధికారులతో కిందిస్థాయి కమిటీ కూడా ఉంటుంది. కానీ ఇప్పటివరకూ వడదెబ్బ మృతులను రికార్డు చేయలేదు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించలేదు. ఇప్పటికైనా వడదెబ్బ మృతులకు ఆపద్బంధు పథకం అమలుచేసి ఆర్థిక తోడ్పాటు అందించాలి. వడగాలులను ఎలా ఎదుర్కోవాలో పాలకులు ప్రజలలో చైతన్యం కల్పించాలి. వడదెబ్బ మరణాలను అరికట్టాలి. అందుకు సత్వరమే యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలి.

# అరణ్యం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృశ్యమైన చర్య.

ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైపు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైపు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. ఇది అంకెల గారడీ. ఒకప్పుడు మన దేశంలో 30శాతానికి పైగా అడవులు విస్తరించి ఉండేవి. ఇవుడు దేశ భూభాగంలో అటవీ విస్తీర్ణం 21.34శాతం మాత్రమే. దట్టమైన అరణ్యాల జోలికి అసలు వెళ్ళకూడదని అంతర్జాతీయంగా పర్యావరణవేత్తలు పదేపదే చెబుతున్నారు. కానీ మన దేశంలో భారీ డ్యాంల కోసం, రక్షణ విభాగం, జలవిద్యుత్ ప్రాజెక్టులు, గనుల నిర్మాణం కోసం దట్టమైన అరణ్యాల్ని సైతం నిర్మూలిస్తున్నారు. దీని ప్రభావం దీర్ఘకాలికం. జీవవైవిధ్యం దెబ్బతినడమే కాక అకాల వర్షాలు, తుఫాన్లు, వరదలు, భూకంపాలు తలెత్తడానికి దారితీస్తుంది.

అభివృద్ధి జరగాలంటే అడవులు అంతరించక తప్పదనే వాదన ముందుకు తెస్తున్నారు. అభివృద్ధి ఎవరికోసం, ఎందుకోసమనే ప్రశ్నలకు సరయిన జవాబు ఉండదు. దేశీయ పెట్టుబడిదారులకోసం, బహుళజాతి కంపెనీల కోసం అడవుల్ని నిర్మూలించడాన్ని భవిష్యత్ తరాలు క్షమించవు. అడవుల్ని నరికివేసే క్రమాన ఎన్ని చెట్లను కోల్పోతారో, అన్ని చెట్లను ప్రత్యామ్నాయంగా మరోచోట పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రకారం కృత్రిమంగా మొక్కల పెంపకం కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ అరణ్యమంటే కేవలం చెట్లు కాదు, పక్షులు, జంతువులు, నేల, అక్కడ నివసించే మానవులు... ఇంకా అపారమైన జీవవైవిధ్యం. వాటిని మరోచోట పున:ప్రతిష్టించడం సాధ్యం కాదు. యురేనియం కోసం నల్లమలని నాశనం చేస్తే మరోచోట దానిని అంతే సహజసిద్ధంగా నిర్మించగలరా? ఇవాళ దగ్ధమవుతున్న అరణ్యాల్ని మరల సృజించడం సాధ్యమా?

ప్రకృతి ప్రసాదించిన అపురూప వరాలు అరణ్యాలు. మానవాళికి అవాసంగా, ఆసరాగా ఈ అరణ్యాల గొప్పతనాన్ని, వాటి సహజ సౌందర్యాన్ని విభూతి భూషణ్ బందోపాధ్యాయ 'వనవాసి' నవలలో అద్భుతంగా చిత్రించారు. 'అడవి గాచిన వెన్నెల' అంటారు. కానీ చంద్రోదయాన్ని, హాయిలు పోయే వెన్నెల అసలుసిసలు సౌందర్యాన్ని అడవిలో మాత్రమే చూడగలం. 'అడవి తల్లికీ దండాలో' అని మనవాళ్ళు పాడుకుంటారు. అటవీ వైవిధ్యాన్ని, మాయమర్మం ఎరుగని ఆదివాసుల జీవన రీతులను అల్లం రాజయ్య, సాహుల 'కొమురం భీము', వసంతరావు దేశ్‌పాండే 'అడవి' నవలల్లోనూ చదివి ముగ్ధులమవుతాం. కేశవరెడ్డి నవల 'అతను అడవిని జయించాడు' ఒక దృశ్యకావ్యమనే చెప్పాలి. అల్లం శేషగిరిరావు రాసిన వేట కథల్లోనూ అడవి ఔన్నత్యం రూపుగడుతుంది. తెలుగు కవులకీ, కథకులకీ అడవి గొప్ప ప్రేరణ, తరగని ఇతివృత్తం.

ఇవాళ నల్లమల్లలో యురేనియం తవ్వకాలంటే మండిపడుతున్న కవులు, రచయితలు తమ కలాలకు పదునుపెట్టారు. అడవిని స్మరిస్తున్నారు. అడవి వస్తువుగా కవిత్వాన్ని సృజిస్తున్నారు. నిజానికి గొప్ప సాహిత్యసృష్టికి అడవులే కదా మూలం. రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాల్లో అరణ్యాల వర్ణన కమనీయం. బెజ్జారపు రవీందర్ రాసిన 'తాటక' నవల అడవుల్ని నిర్మూలించే వారికీ, వాటిని కాపాడుకోవాలనుకునే వారికి మధ్య జరిగిన ఘర్షణని ప్రతీకాత్మకంగా చూపింది. అడవుల్లేని ప్రపంచాన్ని ఊహించగలమా? అడవుల్ని నిర్మూలిస్తేనే విద్యుత్ వెలుగులు లభిస్తాయంటే ఆ వెలుగులు ఎవరికోసం? ఎందుకోసం? అనే ప్రశ్నలు సహజం. అరణ్యం పట్ల సృజనశీలుర అమేయమైన మమకారమే ఈ ప్రశ్నలకు మూలం. ఇది అరణ్యాలను కాపాడుకునే దిశగా క్రియాశీలతని సంతరించుకోడం ఇవాల్టి అవసరం.

# మౌన యుద్ధం మనిషి మిన్న

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః మనిషికన్నా మనిషి మాటకున్న విలువ మిన్న మనుషుల మధ్య మాటలకున్న విలువ మరీ మిన్న మనుషుల మధ్య మాట కరువైనవుడు శ్మశాన నిశ్శబ్దం రాజ్యమేలుతుందిపభ్రుత్వానికీ ప్రజలకూ మధ్య మాట కరువైనవుడు రాజ్యమే ఒక శ్మశానాన్ని తలపిస్తుంది- అవును! ఇప్పుడు కాశ్మీర్‌లో అదే జరుగుతోంది. ఉగ్రవాదానికి-కేంద్రానికి మధ్య అంటూ మొదలైన యుద్ధం ఇప్పుడు కేంద్ర పాలక పార్టీకి - కాశ్మీర్‌లోని ప్రజాస్వామ్య పార్టీలకూ మధ్య కేంద్రీకృతమైంది. ఫలితంగా కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ చెరసాలలో మగ్గుతున్నారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగుని విపరీతమిది. తలచుకుంటేనే వొళ్లంతా జలదరించే అనూహ్యమైన అప్రజాస్వామిక పరిణామమిది. మరీ ముఖ్యంగా భారతదేశ జాతీయజెండా కాశ్మీర్‌లో సగర్వంగా ఎగిరేందుకు జీవితాంతం చావుకు ఎదురీది శ్రమించిన 81ఏండ్ల కురువృద్ధుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లాను అరెస్టు చేయడం. ఫరూఖ్ అబ్దుల్లా విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పరమ దుర్మార్గమైనది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఆగస్టు 5 నుంచే ఫరూఖ్‌ను గృహనిర్బంధంలో ఉంచారు. ఆగస్టు 6న కేంద్ర హొం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రసంగిస్తూ ఫరూఖ్‌ను అరెస్టు చేయడం కానీ, నిర్బంధంలోకి తీసుకోవడం కానీ జరగలేదని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధమాడారు. దీంతో తమిళనాడుకు చెందిన ఎండీఎంకే నేత వైగో ఫరూఖ్ ఎక్కడున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్ దాఖలు చేయడంతో ఆయనను అరెస్టు చేసినట్టు ప్రకటించారు.

సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే తరిగామితో సహా కాంగ్రెస్, నేషనల్ కాంగ్రెస్, పీపుల్స్‌డెమోక్రటిక్ ఫ్రంట్.. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములైన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలంతా ఇప్పుడు నిర్బంధంలో మగ్గుతున్నారు. ఇన్నాళ్ళూ కాశ్మీర్ ప్రజల గొంతుకగా ఉన్నవారు, వేర్పాటువాదుల నుంచి పొంచి ఉన్న ముప్పుకు బెదరకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్ళంతా జైళ్ళల్లో మగ్గుతున్నప్పుడు ఇక అక్కడ రాజకీయ ప్రక్రియకు తావెక్కడిది? దశాబ్దాలుగా రగులుతూ ఉన్న కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు వీలెక్కడిది? అంటే, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించేందుకు సిద్ధంగా లేదని మనకు అర్థమవుతున్న అంశం. మరి, రాజకీయ ప్రక్రియకు పూర్తిగా తలుపులు మూసేసిన కేంద్రం ఇప్పుడు అక్కడ ఏమి చేయబోతోంది? మాటలకు (చర్చలకు) మార్గం మూసేసిన తరువాత ఏమి జరుగుతుంది? మరింతగా నిర్బంధం పెరుగుతుంది. మరిన్ని వేలమందిని జైళ్ళల్లో కుక్కేస్తారు. కాశ్మీర్‌లో జైళ్ళు చాలకపోతే దేశంలోని జైళ్ళన్నిటికీ కాశ్మీరీయులను తరలిస్తారు. నిజానికి ఇప్పటికే ఆ తరలింపు మొదలయ్యింది. ఇంటికొక్కరు, ఆ ఇంటిని పోషించాల్సిన అవసరం, శక్తి ఉన్నవాళ్ళు ఇంటికి దూరమైన తరువాత ఆ కుటుంబం, కుటుంబానికి దూరమై జైలులో ఉన్న వ్యక్తి డీలా పడిపోతాడనీ, తీవ్ర నిరాశలో, నైరాశ్యంలో కూరుకు పోతారనీ, ఎంత ప్రతిఘటించినా వ్యర్థం, అత్యంత బలమైన రాజ్యంతో ఢకొని తాము అనుకున్నది సాధించడం అసాధ్యమన్న నిర్ణయానికి వచ్చి సర్కారుతో రాజీ పడతారనీ, ఉన్న దాంతో సర్దుకుపోవడం అలవర్చుకుని అణగిమణగి పడిఉంటారనీ.. కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే కేంద్రంలోని బీజేపీ సర్కార్ కాశ్మీర్ ప్రజలపై మానసిక యుద్ధం చేస్తున్నదిప్పుడు. చుట్టూ నిశ్శబ్దాన్ని నింపి, నిశ్శబ్దంలో జనాన్ని నింపి, ఆ మాటలు లేని మౌన జీవితంతో జనం విసిగివేసారిపోయేలా చేసి లొంగదీసుకోవాలని చూస్తోంది.

కాశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పూర్తిగా సమర్థనీయమని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రకటించిన తరువాత ఇక ప్రజలకు ప్రత్యామ్నాయం ఎక్కడిది? తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై జరుగుతున్న దౌర్జన్యాన్ని జనం ఎక్కడికెళ్లి విన్నవించుకోవాలి? తమకు న్యాయం జరిగేలా చూడాలని ఎవరిని వేడుకోవాలి? అలా విన్నవించుకునే, వేడుకునే అవకాశం లేకుండా చేయడమే నరేంద్ర మోడీ సర్కారు ఎత్తుగడ. ప్రత్యామ్నాయం కోల్పోయిన జనం అనివార్యంగా తాము చెప్పినట్టు వింటారని, తమ కాళ్ల చెంత పడి ఉంటారనీ కమలనాథుల నమ్మకం.

నిజమే! లోపల రగులుతున్న అగ్నిపర్వతం కూడా బద్ధలయ్యే వరకూ పైకి ప్రశాంతంగానే కనిపిస్తుంది. అంతమాత్రాన అది బద్దలయ్యేవరకు తనలోపల ఉన్న గుణాన్ని కోల్పోయినట్టు కాదు. ప్రజలూ అంతే. జీవితం తమలో రగిలించిన తిరుగుబాటు తత్వాన్ని ఆశయం సిద్ధించేంత వరకూ అస్సలు కోల్పోరు. ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో లోలోన అణచుకుంటారు. అదనుచూసి అగ్నిపర్వతమై బద్ధలవుతారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి.

కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులకత్రం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృాఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృాఎద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృాఎద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా వుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్‌ఐసీ, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృాఎద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్‌బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ. 70వేలకోట్లను కేంద్రం కేటాయించింది. నిరర్థక ఆస్తుల ఊబిలోకి జారిపోయిన బ్యాంకులను బయటకు లాగే పేరిట విడతలవారీగా వేలకోట్లు కుమ్మరిస్తున్నది. బ్యాంకుల వద్ద డబ్బు లేకపోవడానికి కారణం పారిశ్రామికవేత్తల్లో కొందరు తీసుకున్న డబ్బును చెల్లించకుండా ఎగ్గొట్టడమే. బ్యాంకులను మోసగించిన వారిపై ఎలాంటి చర్యలూ లేవు. వారి నుంచి వసూళ్లు చేస్తున్నదీ లేదు. మందగమనానికి ప్రజల్లో కొనుగోలుశక్తి లేకపోవడమే ప్రధాన కారణం. విదేశీపెట్టుబడుల కోసం ద్వారాలు తెరవడం, పారిశ్రామికవేత్తలకు ఉద్దీపనలు, రాయితీలు, వడ్డీరేట్లు తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నా ఇవేమీ దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను ఆదుకోలేవన్నది ఆర్థికనిపుణుల విశ్లేషణ.

యాజమాన్యాలను ఆదుకునేందుకు కేంద్రం పెద్దలు హడావుడి పడ్డారే గాని, ఉద్యోగాలు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు సహాయంగా చిటికెన వేలు కదల్చలేదు. ఈ ఉద్దీపన కుబేరులకు తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించిన విధానాల వల్లనే అసమానతలు పెరిగాయన్నది వాస్తవం. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహించడమే పరిష్కారమార్గమని అమర్త్యసేన్, ప్రభాత్‌పట్నాయక్ లాంటి ఆర్థిక వేత్తలతో పాటు వామపక్షాలూ చెబుతున్నాయి. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం మేధావుల విజ్ఞప్తులను చెవికెక్కించుకుంటున్నదెక్కడీ.

# మహా మంచిమాట

కోదాడ, మేజర్‌న్యూస్ : కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్దాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. "కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ "ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహోదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు వుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృాఎష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్దాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

*"జన గణ మన అధినాయక జయహే!*
*భారత భాగ్యవిధాతా!*
*పంజాబు సింధు, గుజరాత, మరాఠా*
*ద్రావిడ, ఉత్కళ, వంగ!*
*వింధ్య, హిమాచల, యమునా గంగ*
*ఉచ్ఛల జలధితరంగ!"...*

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృాఎతిక ముఖచిత్రాన్ని హృాఎద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందరు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృాఎతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని "ప్రతిజ్ఞ" చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. "ఒకే దేశం.. ఒకే భాష" అంటూ బీజేపీ అధ్యక్షుడు, హోం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృాఎష్టిస్తున్నది.

"హిందీ దివస్" సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృాఎతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని "భారత యూనియన్"గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు "ఒకే దేశం ఒకే భాష" అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృాఎభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృాఎతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృాఎషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృాఎభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము వుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!? అటువంట ప్పుడు భారతదేశం నా మాతృాఎభూమి అని, బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ఎలా చెప్పుకోగలం..!?

అందుకే అమిత్‌షా ప్రకటన పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హిందీయేతర రాష్ట్రాలన్నీ విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణాది భగ్గుమంది. ఆయా రాష్ట్రాల ప్రజలూ, భాషా సాంస్కృాఎతిక సంస్థల నిరసనలు మిన్నంటాయి. ఆయా రాష్ట్రాల బీజేపీయేతర ముఖ్యమంత్రులందరూ స్పందించారు, ఖండించారు. కానీ తెలుగు నేలమీద ఆ స్థాయి స్పందనలు లేకపోవడం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ నోరు మెదపకపోవడం విచారకరం.

రాజ్యాంగంలో పేర్కొన్నట్టు ప్రజలు ప్రధానంగా మాట్లాడే 22 అధికార భాషల్లో హిందీ కూడా ఒకటన్న విషయాన్ని మరుగునపెట్టి.. హిందీ ఒక్కటే జాతీయ భాష అన్న అబద్ధాన్ని నెత్తిన పెట్టుకుని ఊరేగజూస్తున్న పరివారానికి అడ్డుకట్ట వేయకపోతే జరుగబోయేది సాంస్కృాఎతిక విధ్వంసమే. అది చరిత్రనే కాదు, భవిష్యత్తునూ మంటగలువుతుంది. ఇది అమిత్‌షా బృాఎందానికి తెలియనిదేమీ కాదు. తెలిసీ ఎందుకు చేస్తున్నారంటే.. వారికి కావల్సింది కూడా అదే కాబట్టి. మౌలికంగానే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది భారతీయ సాంస్కృాఎతిక వైవిధ్యానికీ, చారిత్రక నేపథ్యానికీ, భిన్న జాతుల, మతాల సహజీవన సౌభ్రాతృాఎత్వానికీ విరుద్ధమైన భావజాలం. భారత రాజ్యాంగానికీ, దాని లౌకిక స్ఫూర్తికీ వ్యతిరేకమైన రాజకీయ సిద్ధాంతం. కాబట్టి ఆ సిద్ధాంతాల ప్రాతిపదికనే అవి పాలన సాగిస్తున్నాయి. కానీ వాస్తవమేమిటంటే.. వారు ప్రతిపాదిస్తున్న హిందీ, హిందూ, హిందూత్వలకు భిన్నమైనదీ, ఉన్నతమైనదీ, విస్తృాఎతమైనదీ ఈ దేశం. "భిన్నత్వంలో ఏకత్వమ"నే భారతదేశ విశిష్టతనూ, ప్రత్యేకతనూ మరిచి, హిందీ మాత్రమే ఈ దేశాన్ని ఏకం చేయగలదనడం ముమ్మాటికీ తప్పుడు అభిప్రాయం. అయినా అధికారం చేతిలో ఉంది కదా అని బలవంతంగా రుద్దితే అది భాషాపరమైన యుద్ధాలకు దారితీసి దేశ సమైక్యతకూ, సమగ్రతకూ ముప్పు తెస్తుందే తప్ప ఐక్యత ఎలా సాధిస్తుంది..!? ఇది ఒకే దేశం, ఒకే జాతి, ఒకే సంస్కృాఎతి, ఒకే ఎన్నిక అనే ఆర్ఎస్ఎస్ భావజాలంలోంచి వుట్టుకొచ్చిన కుతంత్రం. ఈ కుతంత్రాలను గ్రహించి ఎండగట్టడం ద్వారా మాత్రమే ఈ దేశ ఐక్యత కాపాడుకోగలం.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ "మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు "చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె "మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు.

ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు.

# గంజి యుగంధర్‌కి ఆసియా అంతర్జాతీయ అవార్డు ప్రధానం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన గంజి యుగేందర్ (ఇక్కత్‌వరల్డ్)కి ఆసియా అంతర్జాతీయ అవార్డు లభించింది. రూలా–ఆసియా అవార్డు వాళ్లు నిర్వహించిన బిజినెస్ అవార్డ్స్‌లో శ్రీలంక, భూటాన్, మలేషియా, నేపాల్, కెన్యా, మారిషస్, మాల్దీవులు, భారతదేశం నుండి పలువురు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. చేనేత రంగంలో ఉత్తమ సేల్స్, తయారీకి, కొత్త డిజైన్లు సృజనాత్మకత ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విక్రయాల నిర్వహణకి గాను ఇక్కత్ వరల్డ్ అధినేత గంజి యుగంధర్‌కి ఆసియా బెస్ట్ హ్యాండ్లూమ్ స్టోర్ అవార్డుని ఆదివారము తమిళనాడులోని తిరుచిరాపల్లిలో ఏర్పార్టు చేసిన ఆసియా అవార్డు వేడుకలో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా యుగేందర్ మాట్లాడుతు అవార్డు వచ్చినందుకు చాల సంతోషంగా ఉంది అని, ఇక్కత్ వరల్డ్ ఈ స్ధాయికి చేరు కొనేందుకు సహకరించిన చేనేత కార్మికులుకి,కస్టమర్లుకి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

# మునుగోడు గడ్డ కాంగ్రెస్‌కు అడ్డా

## మునుగోడు మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు పై శ్రమించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు గడ్డ కాంగ్రెస్‌కు అడ్డా అని కిష్టాపురం ఎంపీటీసీ మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు అన్నారు. సోమ వారం మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఆదివారం ప్రకటించిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో మరోసారి మునుగోడు గడ్డ కాంగ్రెస్‌కు అడ్డా అని మరోసారి రుజువు అయిందని అయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేదల పార్టీ వచ్చిందని ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ ప్రజలు కుటుంబ పాలనకు చరమగీతం పాడారని అన్నారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అఖండ విజయానికి అహర్నిశలు కృషి చేసిన మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులకు మరియు పొత్తులో భాగంగా రాజగోపాల్ రెడ్డి గెలుపునకు విశేష కృషి చేసినటువంటి సిపిఐ మరియు టిడిపి ముఖ్య నాయకులకు గ్రామ శాఖఅధ్యక్షులకు, ప్రజాప్రతినిధులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, మహిళలకు, పార్టీ కార్య కర్తలకు మునుగోడు మండల ఓటరు మహాశయులందరికీ మునుగోడు మండల కాంగ్రెస్ కమిటీ పక్షాన అయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# రాజగోపాల్ రెడ్డి గెలుపు సంతోషం

## తొర్పునూరు రవి గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలవడం, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంతోషంగా ఉందని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తొర్పునూరి రవి గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం రాంనగర్ కాలనీలో రవి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ, రాజగోపాల్ రెడ్డి గెలుపును హర్షిస్తూ సోమవారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ మెజార్టీతో మునుగోడు ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజగోపాల్ రెడ్డికి పదవుల పై వ్యామోహం లేదు

## మునుగోడు ప్రజల శ్రేయస్సే వారికి ముఖ్యం

## మోగుదాల రమేష్ గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోనే అత్యధిక పోలింగ్‌తో రికార్డ్ నెలకొల్పిన మునుగోడు నియోజకవర్గ ప్రజలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపించి, మునుగోడు గడ్డ కాంగ్రెస్ అడ్డా అని మరోసారి నిరూపించుకున్నారని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్ అన్నారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామాతోనే మునుగోడు అభివృద్ధి జరిగిందని ప్రజలు బలంగా విశ్వసించే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రజలు ఆశీర్వదించి గెలిపించారన్నారు. రాజగోపాల్ రెడ్డికి పదవుల పై వ్యామోహం లేదని మునుగోడు ప్రజల శ్రేయస్సే వారికి ముఖ్యమన్నారు. కుటుంబ పాలన వల్ల రాష్ట్రంలో ప్రజలు చాలా విసిగిపోయి ప్రజలు అధికార మార్పు కోరుకున్నారన్నారు. కోట్లాది మంది ప్రజల ఆకాంక్షల మేరకు సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని గుర్తు చేశారు. దానిని అదునుగా తీసుకున్న కేసీఆర్ మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని తొమ్మిదిన్నరేళ్ల కాలంలో అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని అర్థం చేసుకున్న రాష్ట్ర ప్రజలు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి సోనియాగాంధీ రుణం తీర్చుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేసి ప్రజల మన్ననలను పొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడుతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి విజయాన్నందించిన ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# గెలిచిన డాక్టర్ ఎమ్మెల్యే అభ్యర్థులకు అభినందనలు

## డాక్టర్ ఉపేందర్ నాయక్, ఎమర్జెన్సీ ఫిజీషియన్

చివ్వెంల, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో 15 మంది డాక్టర్ అభ్యర్థులను మునుపెన్నడూ లేని విధంగా ప్రజలు గెలిపించడం శభపరిణామమని ఎమర్జెన్సీ ఫిజీషియన్ డాక్టర్ ఉపేందర్ నాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ....గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందివచ్చిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల కష్ట సుఖాల్లో నిరంతరం భాగస్వాములు అవుతూ సరికొత్త పాలనకు మార్గదర్శకం చేయాలని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. మనందరికి తెలిసిన విధంగా ప్రపంచంలోనే కష్టతరమైనది వైద్య విద్య....ఎంతో కష్టపడి చదివితే కాని డాక్టర్ కాలేని మనం అందరికి విలువైన ఆరోగ్యాన్ని అందించడం కోసం అహర్నిషలు పాటు



పడుతుంటామని అన్నారు. అటు వంటి వైద్య రంగం నుండి ప్రజా ప్రతినిధిగా మారిన మీరు మరింత బాధ్యతాయుతంగా సమాజంలో నడుచుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే క్రాఫ్‌లోన్‌లు ఇవ్వాలి

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః శాలిగౌరారం మండలంలోని బ్యాంక్ అధికారులు రైతులకు క్రాఫ్‌లోన్‌లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు యంపల్ల పురుషోత్తం రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాలిగౌరారంలోని ఎస్.బి.ఐ బ్యాంక్ అధికారులు సరైన సర్వీస్ అందించకుండా బ్యాంక్‌ల చుట్టూ తిప్పుకుంటూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. సామాన్య ప్రజలను, రైతులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారన్నరు. దీనిపై ఉన్నత అధికారులు సందించి సంబందిత బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు సత్వరమే క్రాఫ్‌లోన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## మునిసిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ

## కౌన్సిలర్ సామినేని నరేష్

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ కాంట్రాక్టర్‌ను కోరారు. 3వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన పనులను వేగవంతంగా పూర్తిచేయిస్తున్నట్లు వివరించారు. కౌన్సిలర్ సామినేని నరేష్, ఏఈ అంజలి, వర్క్ ఇన్‌స్పెక్టర్ తనీష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# గెలుపే ధేయంగా పనిచేసిన షేక్ సైదాకు ఘన సన్మానం

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో హుజూర్‌నగర్–89 అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంలోని పోలింగ్ బూత్ 222 పోలింగ్ లో నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ సైదాకు ముస్లిం యువకులు యూసూఫ్, రఫీ, సత్తార మీరా ఘనంగా దట్టి కట్టి, శాలువాతో సన్మానించి స్వీట్లు పంచారు. అనంతరం 19వ వార్డు అధ్యక్షుడు, గౌడ సంఘం అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణ గౌడ్, 19వ వార్డు మాజీ కౌన్సిలర్ వల్లపుదాసు ఎల్లమ్మ–వెంకటేశ్వర్లు, వార్డు ప్రజలతో కలిసి శాలువాతో సత్కరించి పూలమాలవేసి సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణ మాట్లాడుతూ హుజూర్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో పదవులు దరిచేరినా స్వీకరించకుండా కార్యకర్తలా శ్రమించి పార్టీలు మారకుండా అధికార పార్టీ ఎన్ని ఒత్తిళ్లకు గురి చేసినా ఎన్ని కేసులు పెట్టినా ఉత్తమ్ కుమార్ గెలుపు కోసం కృషిచేసిన సైదా మేస్త్రిని వార్డు ప్రజల తరపున ఘనంగా సన్మానించుకున్నామని సూర్యాదిన పత్రికకు తెలిపారు.

